

# సత్యవాక్కు

## క్రైస్తవ మాస పత్రిక

THE WORD OF TRUTH

## మీకొక సదవకాశము!

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న "సత్యవాణి" యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలు పొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగ ములు, తదితర పుస్తకములు 20 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 15/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి!!

**SATYA VANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA-533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియజేయండి. ఇది అత్యవసరం!!

రాజన్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్యం

**THE WORD OF TRUTH**

P.O. Box 80, KAKINADA, A.P. 533 001

Editor: J.C. CHOATE | Managing Editor: JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

సంపుటి **11** అక్టోబరు **1990** సంచిక **3**

## సంపాదకీయము

### క్రీస్తుకు శిష్యత్వము
### ( Discipleship to Christ)

శిష్యత్వమునుగూర్చి మన ప్రభువు తన శిష్యులతో ఈ మాటలు చెప్పారు: "ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తుకొని నన్ను వెంబడింపవలెను" (మత్త 16 : 24).

ఒకడు క్రీస్తుకు శిష్యుడు కాకముందు, దేవుని చిత్తానికి లోబడుచు తన స్వార్థాన్ని త్యజించాలి. మానవుడు తన తలంపులకు భిన్నముగా యున్నను దేవుని చిత్తానికి లోబడాలి, తన సొంత చిత్తాన్ని, మరచి పోవాలి. వాక్యాన్ని వినిన తరువాత వాక్యానికి విరుద్ధముగా యున్న తమ తలంపులను, క్రియలను విసర్జించుట అనేకులకు కష్టతరముగా యున్నది. మనలో అనేకులు దేవుని ఘనపరచాలని కోరుదురుగాని, అది మన యిష్టమొచ్చినట్లు పరివర్తిస్తూనే ఆపని చేయాలనుకొంటారు.

అయితే అట్టి స్వభావము వలన ఒకడు తన స్వార్థాన్ని (తన్ను తాను) ఉపేక్షించుకొనలేడు. సరిగదా అతడు తన స్వేచ్ఛకే బానిస అవుతాడు.

అపొ. పౌలు ఇట్టి బానిసత్వాన్ని గూర్చి హెచ్చరిక చేసాడు: "లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో అది చావునిమిత్తముగా పాపమునకేగాని, నీతి నిమిత్తముగా విధేయులకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా? (రోమా 6 : 16).

నేటి మన సమాజంలో అనేకులు తమకొరకు తామే జీవించుచున్నారు. విశిష్టమైన విలువలు వారికక్కరలేదు. జీవితము యొక్క నిత్యభావాన్ని అంతిమ గమ్యాన్ని ఎరుగకుండగనే గైకొనిన నిర్ణయముల బానిసలు వారు. అందువలన తనకు తానే పరిచర్య చేసుకొనే జీవితం అర్థరహితమైన నిర్ణయాలకు గురియై నిరాశకు నిస్పృహకు దారితీయును. యిట్టి అర్థరహిత జీవితాన్ని ఒకడు ఎంత కాలము జీవించగలడు? జీవించలేడు గదా. తనకుతానే జీవించువాడు దేవుని నుండి వేరైనవాడు. దేవునినుండి పొందే ఎడబాటు మరణం.

స్వార్థాన్ని నమ్ముకొనుట మాని, మన ప్రభువును మనము నమ్మాలి. తన్ను తాను ఉపేక్షించుకొని, దేవుని వాక్య పిలుపునుబట్టి ఆయనకు విధేయత చూపుటవలన ఒకడు క్రీస్తులో జీవమును పొందగలడు. ఒకడు దేవునియందు పరిపూర్ణ విశ్వాసము కలిగి యున్నప్పుడు నిజస్వాతంత్ర్యము సంపాదించుకొనును. ఆ దేవుడు మానవులను రక్షించుటకు కృషి చేయుచున్నవాడు. ఆ దేవుడు మానవుని బానిసత్వమునుండి విమోచించువాడు.

తన స్వార్థాన్ని దేవుని కొరకు అర్పించు మానవుడు, దేవుని చిత్తాన్ని జరిగించుటయే తన జీవిత పరమార్థమని అంగీకరించును.

క్రీస్తు కొరకు తమ్మును తాము ఉపేక్షించుకొనిన వారికి పౌలు ఇట్లు వ్రాసాడు: "మీరు పాపమునకు దాసులైయుంటిరి గాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయపూర్వకముగా లోబడినవారై పాపము నుండి విమోచింపబడితిరి నీతికి దాసులైతిరి, ఇందుకు దేవునికి స్తోత్రము" (రోమా 6:17, 18).

మనందరము గైకొనవలసిన నిశ్చయత యిది. మొదటి శతాబ్ది క్రైస్తవులు కలిగియుండిన ఉపదేశ క్రమమును మనము కలిగియున్నాము. అయితే అహంభావాన్ని, స్వార్థాన్ని ఉపేక్షించుకొనే శక్తిని కలిగియున్నామా?

—o—

## దేవుడు వారిని క్రైస్తవులని పిలిచెను

## ( God Called them Christians )

— గయ్. వి. కేస్ట్

మరొక విధంగా కాక దేవుడు నన్ను క్రైస్తవుడని పిలుచుట శ్రేష్టము. సహోదరుల యొక్కయు, స్నేహితుల యొక్కయు ప్రేమను గౌరవాన్ని మరియు నమ్మకాన్ని కలిగియుండుట నాకెంతో మేలు. "అతడు క్రైస్తవుడు" అని నన్నెరిగినవారు పిలుచుట కంటె గొప్ప విషయము మరేదీ లేదు. "అతడు గొప్పవాడు" "అతడు యోగ్యుడు" అనిపించుకొనుట కంటె ఇది శ్రేష్టమైనది. దేవుడు ఒక మానవుని క్రైస్తవుడని పిలుచుట అద్భుతమైన గౌరవ వచనము. అంతియొకయలోని శిష్యులను క్రైస్తవులని దేవుడు మొట్టమొదట పిలిచెను (అపొ. కా. 11: 26).

పవిత్రమైన యెషయా ఈలాగు చెప్పెను: "జనములు నీ నీతిని కనుగొనును, రాజు లందరు నీ మహిమను చూచెదరు, యెహోవా

నియమింపబోవు క్రొత్త పేరు నీకు పెట్టబడును". యెష 62 : 2, ఇది క్రొత్తనిబంధన గ్రంథమందలి అపొస్తలుల కార్యములు 11:26 నందు నెరవేరెను. "మొట్ట మొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులన బడిరి". "పిలిచెను" (Called) అను పదము సామాన్యంగా వాడబడే పదము కాదు. క్రొత్తనిబంధన యందలి ఈ పదానికి "దైవసంబంధ మైన సమాచారము యొక్క సంపూర్ణత" అని అర్థము. అందుచేత ఆదిమ కాలంలో శిష్యులు దైవసంబంధమైన పిలుపును బట్టి క్రైస్తవు లయ్యారు. దేవుడు ఆ పేరును వారి కిచ్చెను.

క్రైస్తవుడు అంటే లోకం చూసే విధానాన్ని బట్టి అనేక రకాలు. "క్రైస్తవు డెవరు?" అని నీవు ప్రశ్నిస్తే రకరకాల జవాబులు నీకు దొరుకును. మంచి నైతిక విలువలు కలిగిన ఒక మనుష్యుడు క్రైస్తవుడని లోకము భావించుచున్నది. నైతిక జీవితము చాలా అవసరం కాని క్రీస్తుకు ముందు మంచి నైతిక జీవితము గల మను ష్యులు పుట్టి చనిపోయిరి. నీతిమంతుడు, నిజాయితీ పరుడు, దాతృ త్వము కలిగినవాడు, తన కుటుంబమును బాగా ఏలువాడు క్రైస్తవు డని కొందరి అభిప్రాయము. ఈ విషయాలన్ని చాలా అవసరమే కాని ఇవి ఒకన్ని క్రైస్తవునిగా చేయలేవు. ఈ పఠనములో దేవుని వాక్యము మాత్రమే కొలబద్దగా తీసుకొని "క్రైస్తవు డెవరు?" ఎవర్నిని దేవుడు క్రైస్తవుడని పిలిచెను ? అనే విషయాలు చదువుదాం. ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న.

## క్రైస్తవు డెవరు ?

క్రీస్తులోనికి నిజంగా మార్పు చెందిన వారెవరు: పేతురు తన మొదటి పత్రిక నందలి మొదటి అధ్యాయమునందు సంపూర్ణమైన మరియు సంతృప్తికరమైన జవాబులను ఇచ్చుచున్నాడు.

1. దేవునికి విధేయుడైన ఆయన బిడ్డ:- “మీరు విధేయులగు పిల్లలై...” (1 పేతురు 1 : 14) 20వ శతాబ్దపు క్రొత్త నిబంధన “విధేయులగు పిల్లలై యుండుడి” అనే ఆజ్ఞ యిచ్చుచున్నది. ఇది దేవునియొక్క రక్షణాసంకల్పానికి లేదా సువార్తకు విధేయులగుటను సూచించుచున్నది. క్రీస్తునందలి విశ్వాసము, ప్రేమతో ఆయనను వెంబడించుట యిందలి అంశములు. విధేయులగు పిల్లలు అన్న మాట మూడు తలంపులను కలుగజేయుచున్నది. అవేవనగా అధికారము, ఆ అధికారమును గౌరవించుట మరియు క్రమ శిక్షణ - విధేయత వెనుక అధికారమున్నది. ఈ పదానికి అర్థము. “చెవి యొగ్గుట, వినుట, అధికారమునకు లోబడుట”. క్రైస్తవుడు దేవుని అధికారమును గౌరవించువాడని ఆయన ఆజ్ఞలను మరియు ఆయన చెప్పిన మాటలను వినువాడని పేతురు చెప్పెను. తల్లిదండ్రులయొక్క ఆధికారానికి లోబడి వారిపై ఆధారపడిన పిల్లవాని వంటివాడు. క్రీస్తులోనికి మార్పుచెందకుండ అతని మనస్సును పరివర్తనను క్రీస్తునొద్దకు తీసుకొని రానివాడు అతని స్వంత చిత్తానికి స్వస్తిచెప్పి క్రీస్తు చిత్తానికి అతడు సమర్పింపబడే వరకు అతనిని దేవుడు అంగీకరించడు.

మన గృహంలోను, పాఠశాలలోను, సమాజంలోను, సంఘము లోను నివసించునప్పుడు దేవునిని, ఆయన వాక్యాన్ని అనేకులు గౌరవించని కాలతలో జీవిస్తున్నాము. క్రీస్తులోనికి మార్పుచెందక ముందు వారి గత జీవితంలో నిగ్రహములేని చెడ్డ కోరికలవైపు విధేయులైన పిల్లలు తిరిగి పోవుట భయంకరమని పేతురు క్రైస్తవులను హెచ్చరించెను. అలా జరగడానికి దోహదంచేసే విషయాల నిమిత్తము మీ దృష్టిని మరల్చకూడదని చెప్పెను. మీ విశ్వాసాన్ని విడిచిపెట్టి లోకమువైపు వారి గత చెడ్డకోరికలు, అలవాట్లవైపు తిరిగి విశ్వాస భ్రష్టులయ్యే ప్రమాదమున్నది. అలా కాకపోతే ఈ హెచ్చరిక చేయుట అర్థంలేని విషయము. పేతురు 2:20-22లో పాత కోర్కెల

వైపు తిరిగి తీసుకొని వెళ్ళే పరిస్థితులు సంపూర్ణముగా నిర్వహింపబడినవి. ఇట్టివారు మొదటి స్థానంలో రక్షింపబడిరని వాదించుటకు ఎవరూ ఉండరు. సువార్త పిలుపును బట్టి మీరు పిలువబడితిరని ఈ వచనము బోధించుచున్నది. "పిలుపు సువార్త కొరకు అనగా సువార్త ప్రకటించు వారిద్వారా యివ్వబడుతుంది" (Lenski)

2. పరిశుద్ధుడుగా నువ్వువాడు :—"నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడి యున్నది" (1 పేతు 1 : 15). "పరిశుద్ధుడు" అనుపదానికి సామాన్యమైన దానినుండి ప్రత్యేకింపబడుట. "లోకమునుండి వేరుచేయబడినవాడు" అని అర్థము. మార్పునొందిన మనుష్యుడు లోకమునుండి బయటకు పిలువబడి లోకమునుండి ప్రత్యేకమైన జీవితము జీవించును. లోకమునుండి అతడు బయటికి పోవలెనని యేసు కోరుటలేదు. దానిని రక్షించగలుగునట్లు లోకముతో కలిసి జీవించాలని కోరుచున్నాడు. "నేను మీతో చెప్పిన మాటనుబట్టి మీరిప్పుడు పవిత్రులై యున్నారు" (యోహా 15:3). "సత్యమందు వారిని ప్రతిష్ట చేయుము. నీ వాక్యమే సత్యము" (యోహా 17:17). "ప్రతిష్ఠించుట" అనగా 'ప్రత్యేకించుట' అని అర్థము. ఒకడు దేవుని వాక్యముద్వారా శుద్ధుడై లోకములోనుండి ప్రత్యేకింపబడిన జీవితమును జీవించువాడే క్రైస్తవుడు. జాతి, రంగు, భాష, విద్య మరియు ఆర్థికస్తోమతలను బట్టికాక అతని ప్రత్యేకతలనుబట్టి లోకములోనుండి సమస్త కల్మషము, దుష్టత్వము నుండి ప్రత్యేకింపబడినవాడు. అతని జీవితంలోని ప్రతి విషయంలోను దేవుని మాదిరినిబట్టి అతని ప్రవర్తన ఉండును. క్రీస్తు మాదిరిని అతడు తన జీవితంలో కలిగియుండును. క్రీస్తులో అతడు నూతన సృష్టి. లోకాన్ని అతడు త్వరగా అర్థము చేసికొనును. ఒక పాప మానవునితో ఒక హద్దును అతడు కలిగియుండును. ఇది నిజము కానట్లయితే అట్టివాడు

నిజముగా మార్పు చెందినవాడో కాడో, అతడు క్రైస్తవుడా అనే విషయము దేవుడే నిర్ణయించును.

**3. దేవుని తండ్రి అని ప్రార్థన చేయువాడు :—** "తండ్రి అని మీరాయనకు ప్రార్థన చేయుచున్నారు" (1 పేతు 1:17) క్రైస్తవుడెవరో పేతురు ఈ వచనములో చెప్పుచున్నాడు. ఈ దైవ సంబంధమైన మాటలలో రెండు సత్యాలున్నాయి. దేవుని తండ్రీ అని ప్రార్థించగలిగిన హక్కును కలిగియుండుట మొదటిది ఆ హక్కును అతడు ఉపయోగించవలసియున్నది. దేవుని తండ్రీ అని పిలువగలిగిన హక్కు ఎవరికుంటుంది? ఈ ప్రశ్నకు జవాబు చాలా సూక్ష్మమైనది. దేవుని కుటుంబంలో ఉన్నవారికే గదా. దేవుని పిల్లలకు ఆయనను తండ్రీ అని పిలిచే హక్కు ఉంటుంది. నాకిద్దరు పిల్లలు. వారు నా కుటుంబంలో ఉన్నారు. ఎందుకనగా వారు నా పిల్లలు వారి సహజ గుణాన్నిబట్టి నన్ను తండ్రీ అని పిలుస్తారు. నా కుటుంబంలో లేనివారు నన్ను తండ్రీ అని పిలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఈ మధ్య నేను హైతి (Haiti) వెళ్ళాను. అక్కడ వీధుల్లో పిల్లలు డబ్బు బహుమానంగా ఇమ్మని అడిగారు. ఒకడు అవకాశంగా తీసుకొని నన్ను తండ్రీ అని పిలవడం నా హృదయానికి ఒకసారి బాధ కలిగించింది. అతనిని ఇంతకుముందు నేను చూడలేదు. అతడు నా సంతానము కాదు. అతడు నా కుటుంబానికి చెందినవాడు కాదు. కుమారత్వము యొక్క ఋజువు లేకుండ ఎవరికీ దేవుని తండ్రీ అని పిలిచే హక్కు లేదు. ఆత్మ సంబంధమైన చట్టముద్వారా దేవుని కుటుంబములోనికి రానప్పుడు ఈ అవకాశము అతనికుండదు. "ఒకడు నీటిమూలముగాను ఆత్మ మూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహా 3 : 5). నీటిమూల ముగాను ఆత్మమూలముగాను తిరిగి జన్మించకుండ ఉన్నవారు దేవుని కుటుంబము వెలుపల ఉన్నట్లు ఈ మాట మనకు తెలియజేయుచున్నది.

నీవు దేవుని కుటుంబములో ఉన్నావా? నీవు తిరిగి జన్మించని యెడల నీవు ఆయన కుటుంబములో లేవు. నీవు తిరిగి జన్మించని యెడల ఆయనను తండ్రీ అని పిలువలేవు. నీవు మార్పు నొందనియెడల నీవు క్రైస్తవుడవు కావు.

కాని క్రైస్తవుడు ఆ హక్కును కలిగియుండి ఆయనను తండ్రీ అని పిలుచుచున్నాడు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొంది ఆయన కుటుంబములో నున్న అనేకులు వారి జీవితాలలో ప్రతి దినము తండ్రితో మాటలాడే అద్భుతమైన అవకాశాన్ని వినియోగించుకొనుట లేదు. మనలో ప్రతివారము ప్రశ్నించుకొనదగిన సరయిన ప్రశ్న యేదనగా "ప్రతి దినము దేవునితో నేను మాటలాడుచున్నానా ?" నేను ప్రార్థించి ఆయన నా యెడల చేసిన మేలుల నిమిత్తము కృతజ్ఞతలు తెలియజేసి ఆయన ఆశీర్వాదాలు కోరుకొనుచున్నానా ? నేను అవసరంలో లేదా నిస్పృహతో మాత్రమే దేవుని సింహాసనం యొద్దకు వస్తే క్రైస్తవుని కోలతకు సరితూగను. భయపడి లేక అలవాటుగా నేను ప్రార్థిస్తే ఆయన స్థాయికి నా ప్రార్థన సరిపడదు. తండ్రిని ప్రార్థించుట ఎంత శక్తి గలది! ఎంత ఆశీర్వాదకరమైనది !

4. పరదేశియై యున్నవాడు :— "మీరు పరదేశులై యున్నంత కాలము భయముతో గడుపుడి" (1 పేతురు 1:17). పరదేశి ఒక క్రొత్తవాడు, ఒక యాత్రికుడు, విదేశంలో కొంతకాలం మాత్రమే ఉండువాడు. ఈ పదం యొక్క ఉద్దేశ్యము "కొంతకాలం నివసించువాడు" ఈ జీవితం త్వరగా వెళ్ళిపోవునది. క్రైస్తవులు సందర్శకులు, వేరే ప్రదేశమునుండి వచ్చిన వారు. వారు తమ మాతృదేశానికి పిలువబడుదురు. మనం నిజమైన క్రైస్తవుల మయితే మనకు పరలోకముతోనే సన్నిహిత సంబంధము. అక్కడే మనకు పౌరసత్వము

(Citizenship) కలదు. ఈ లోకమందు సంచరించే యాత్రికులమను సంగతి చాలా మంది క్రైస్తవులు గ్రహించక పోవుట దురదృష్ట కరము. లోకానికి వారు హత్తుకొని వారి గృహాము అదే అని దానిని విడచుటకు ఇష్టపడరు. లోకవ్యవహారాలలో మునిగి నివసించే శాశ్వత గృహాముగా వారు దానిని చేసికొనుచున్నారు. వారిని ప్రశ్నిస్తే పరలోకమే మాగృహామని చెప్పుదురు. కాని వారికి విచారము లేదు. నేను ఒక ఉదాహరణ చదివాను. "ఒక ఓడలో ఇద్దరు మనుష్యులు ప్రయాణము చేయుచున్నారు. ఒకడు బంధకాలలో నుండి బయటికి వచ్చి ఆనందంలో ఉన్నాడు. మరొకడు తన ప్రజలను, ప్రియమైన వారిని విడిచి పెట్టవలసి వచ్చిన విచారంలో ఉన్నాడు. ఒకడు దూర దేశంనుండి ఇంటికి వచ్చుచున్నాడు. మరొకడు వారి భాష అర్థంకాని, తాను పరిపాలింపబడే రాజు ఎవరో తెలియని క్రొత్త దేశానికి బందీగా వెళ్ళుచున్నాడు. మరణం సమీపించి నప్పుడు మనం ఎవని వలె ఉండాలి ?"

## 5. క్రీస్తు రక్తములో విమోచన పొందిన వాడు :—

"వెండి బంగారములవంటి క్షయ వస్తువులచేత మీరు విమోచింప బడలేదుగాని, అమూల్యమైన రక్తముచేత అనగా నిర్దోషమునను, నిష్క-ళంకమునగు గొర్రెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా !" (1 పేతు 1 : 18). 'విమోచన' అను పదము నకు "విడిపించుట, స్వతంత్రునిగా చేయుట, మూల్యాన్ని చెల్లించి విడిపించుట" అని అర్థము. మార్పు నొందక ముందు మనము స్వార్థ జీవితానికి బందీలమై వ్యక్తిగత ఆనందముతో జీవించితిమి. అప్పుడు లోకము యొక్క ఆకర్షణతోను, ఆశలతోను, మరియు డంబముల తోను ఏకీభవించితిమి. అప్పుడు మన గురి కీర్తి ప్రతిష్టలు, సంపద మనం కోరుకొన్న ఆనందాన్ని వివేచన లేకుండా పొందితిమి. మనము

పాపము యొక్క పాలనలో ఉంటిమి. కాని క్రీస్తు మనలను విమోచించెను. "అలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను" (మత్త 20 : 28).

ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్ను తానే సమర్పించుకొనెను" (1 తిమో. 2 : 6). గతంలో మనము సాతాను బంధకాలలోనుండి పాపమునకు దాసులమైతిమి కాని క్రీస్తు లోకము లోనికి వచ్చి మనము విమోచింపబడునట్లు తన్ను తాను క్రయధనముగా సమర్పించుకొనెను. మనం స్వేచ్ఛను పొందునట్లు మనకు బదులు ఆయన బాధ్యత వహించెను. పాతనిబంధనలో జంతువుల, మనుష్యుల తొలిచూలు పిల్లలు దేవునికి చెందును. ఎద్దుల, మేకల రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము. అందుచేత క్రొత్త నిబంధన క్రింద ఒక్కసారే లోకమంతటికొరకు పాపక్షమాపణగా దేవుడు తన కుమారుని అనుగ్రహించెను. క్రైస్తవుడు ఈ అనుగ్రహముద్వారా విమోచన పొందినవాడై క్రీస్తు రక్తముద్వారా కొనబడి స్వేచ్ఛాస్వాతంత్ర్యలను పొందినవాడు.

6. దేవుడు క్రీస్తును మృతులలోనుండి లేపెనని విశ్వసించువాడు :—"ఆయన...తన్ను మృతులలోనుండి లేపి తనకు మహిమ నిచ్చిన దేవుని యెడల తనద్వారా విశ్వాసులైన మా నిమిత్తము కడవరి కాలములయందు ఆయన ప్రత్యక్షపరచబడెను" (1 పేతు 1 : 21). మృతులలోనుండి క్రీస్తును లేపిన దేవునియందు విశ్వాసముంచుటయే క్రైస్తవుడుగా నుండుటకు ప్రాథమిక సూత్రము. ప్రపంచమందలి అనేక మత నాయకులు, బోధకులు క్రీస్తునందు విశ్వాసముంచుచున్నామని చెప్పుదురు. ఆయన గొప్ప మానవుడని విస్వ

సించుదురు. నిజానికి భూమిమీద నివసించిన వారిలో ఆయనే గొప్ప వాడని, అందరికీ తెలిసినట్లు భూమిమీద క్రీస్తు గొప్ప బోధకుడని, ఆయన గొప్ప తత్వజ్ఞానాన్ని, గొప్ప నీతి సూత్రాలను మానవుల కిచ్చెనని చెప్పుదురు. అదే నోటితో క్రీస్తు మృతులలోనుండి లేచెనను విషయాన్ని, ఆయన జీవితంతో ముడివడియున్న అనేక అద్భుతక్రియలను నిరాకరించుదురు. దేవుడు క్రీస్తును మృతులలోనుండి లేపెనను విషయాన్ని విశ్వసించనివాడు క్రైస్తవుడు కాడు. "దేవుడు మరణ వేదనలు తొలగించి ఆయనను లేపెను" (అ.కా. 2:24). "మీరు జీవాధిపతిని చంపితిరి గాని దేవుడు ఆయనను మృతులలోనుండి లేపెను" (అ.కా. 3:15). "దేవుడు తన సేవకుని పుట్టించి మీలో ప్రతివానిని వాని దుష్టత్వమునుండి మళ్లించుట వలన మిమ్ము నాశీర్వదించుటకు ఆయనను మొదట మీ యొద్దకు పంపెనని చెప్పెను" (అ.కా. 3:26). "మీరందరును ఇశ్రాయేలు ప్రజలందరును తెలిసికొనవలసిన దేమనగా, మీరు సిలువ వేసినట్టియు, మృతులలోనుండి దేవుడు లేపినట్టియు నజరేయుడైన యేసుక్రీస్తు నామముననే వీడు స్వస్థత పొంది మీ యెదుట నిలుచున్నాడు" (అ. కా. 4:10). "మీరు మ్రానున వ్రేలాడవేసి సంహరించిన యేసును మన పితరుల దేవుడు లేపెను" (అ. కా. 5:30). "మన ప్రభువైన యేసును మృతులలోనుండి లేపిన వానియందు విశ్వాసముంచిన మనకును ఎంచబడునని మన నిమిత్తము కూడ వ్రాయబడెను" (రోమా 4 : 24). "దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల నీవు రక్షింపబడుదువు" (రోమా 10:9). క్రీస్తు పునరుత్థానమును నిరాకరించుచూ క్రైస్తవుడని చెప్పుకొనువాడు 'నాటకమే' ఆడుచున్నాడు. అది నాటకమే కాదు, దేవదూషణ కూడ.

కొన్ని సంవత్సరాల క్రితం నేను నాకుటుంబము న్యూయార్కు నగరంలో సంచరించుచు నదీతీరమున ఉన్న సంఘము (Riverside

Church)ను దర్శించితిమి. నమ్మశక్యము కాని గొప్ప అందమైన కట్టడము అక్కడ ఉన్నది. అక్కడ చూసే వారి సమూహములో నుండి ఒకరు అక్కడ విషయాలను వివరించే వానిని "ఈ సంఘములో సభ్యుడగుటకు ఏమి విశ్వసించాలి" అని అడిగారు. ఆగైడ్ ఏమీ విశ్వసించ నవసరం లేదని చెప్పాడు. అతడు ఈ విషయమై ఆలోచించి అక్కడున్న గైడ్ సరిగా విషయాన్ని అర్థం చేసికొనలేదని భావించాడు. "క్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించ నవసరం లేదా?" అని మరల ప్రశ్నించి నప్పుడు, అతడు వెంటనే సూక్ష్మంగా, "నీవు ఏమీ విశ్వసించ నవసరములేదు. ఈ కార్డు మీద సంతకం చేస్తే చాలు నీవు ఈ రివర్ సైడ్ సంఘములో సభ్యుడవు కాగలవు" అని చెప్పాడు మన కొలత దేవునికి వాక్యము. క్రీస్తును దేవుడు మృతులలోనుండి లేపెనని విశ్వసించు వాడే క్రైస్తవుడని దేవుని వాక్యము స్పష్టముగ చెప్పుచున్నది.

7. సత్యమునకు విధేయుడగుట ద్వారా మనస్సును పవిత్రపరచుకొనిన వాడు :- "మీరు సత్యమునకు విధేయులవుట చేత మీ మనస్సులను పవిత్రపరచు కొనినవారు" (1 పేతు 1:22). ఈ వాక్యభాగమందు మూడు మాటలు మనం గమనించగలము.

A) విధేయత : వినుట, సమర్పించుకొనుట అనేవి ఇందలి అంశాలు. యిందు వ్యక్తిగతమైన బాధ్యత ఉన్నది. పవిత్రపరచు కొనుటలో వారి పాత్ర అవసరమైయున్నది. ఆత్మను రక్షించుకొనుటలో మానవుని ముఖ్య పాత్రను గూర్చి అపొస్తలులు నిర్భయముగ తెలియజేసిరి. వ్యక్తిగతముగా ఈ కార్యమునందు పాల్గొనకుండ ఎవరూ పవిత్రులు కానేరరు. సత్యము బోధించే విషయాలకు లోబడినప్పుడు మీ మనస్సుపై దానియొక్క ప్రభావము నీవు పవిత్రుడవగుటకు సహకరించును.

**B)** సత్యము : "సత్యమును గ్రహించెదరు, అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహా 8:32). అసత్యాన్ని గాక సత్యమును జ్ఞాపకముంచుకొని ఆచరించిన యెడల మానవులు స్వతంత్రులగుదురు. సత్యము ద్వారా పవిత్ర పరచబడుట అనగా అదే. ఈవాక్య భాగాలు మానవులు సత్యమును గ్రహించి విధేయులగుట ద్వారా స్వాతంత్ర్యమును కలిగియుండి పవిత్రులగుదురని బోధించుచున్నవి. యేసు, అపొస్తలులు బోధించినదే సత్యము. ఈ సమాచారము క్రొత్తనిబంధన యందున్నది.

**C)** పవిత్రులగుట : ఈపదము నైతికంగాను, ఆత్మీయంగాను విధేయులైన స్థితిలోనికి ప్రవేశించి ఆ స్థితిలో కొనసాగుటను గూర్చి వివరించుచున్నది. వారు విధేయత ద్వారా సత్యమందు పవిత్రులై విధేయత ద్వారా పవిత్రతలో కొనసాగిరి.

8. తిరిగి జన్మించినవారు : "మీరు క్షయబీజము నుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యమూలముగా అక్షయ బీజమునుండి పుట్టినవారు...అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును" (1 పేతు 1: 23). వీరు క్రొత్తగా జన్మించిన వారని ఈ వాక్యభాగము చెప్పుచున్నది. వారు తిరిగి తీసుకొని రాబడినవారు. వారి మొదటి జన్మ శరీరసంబంధమైనది. ఇది ఆత్మసంబంధమైన జన్మ, వారి హృదయంలో అక్షయ బీజమైన దేవుని వాక్యము నాటుట ద్వారా క్రొత్త జన్మ కలుగుచున్నది. ఈ క్రొత్త జన్మ మానవాతీతంగా వివరించలేని విధంగా ఆశ్చర్యంగా కలుగుతుంది. ఈక్రొత్త జన్మ ఏవిధంగా కలుగునో, క్రొత్తజన్మ అనగా ఏమిటో పేతురు వివరించుచున్నాడు. క్రీస్తు రక్తముద్వారా మనము విమోచింపబడితిమని పేతురు చెప్పుచున్నాడు. అది దేవుని పని. ఒకడు తన్నుతాను విమోచించుకొనలేడు. తరువాత పేతురు ఈలాగు చెప్పుచున్నాడు. సత్యము

నకు విధేయులగుట ద్వారా మన మనస్సులను పవిత్ర పరచుకొను చున్నాము. ఇది మానవుని పని. క్రీస్తు రక్తములో విమోచన మరియు విధేయతద్వారా మనస్సును పవిత్రపరచబడుటయే నూతన జన్మ. అదే తిరిగి జన్మించుట అనునది. అందుచేత క్రైస్తవుడు వాక్య మందు నిలిచియుండి, జీవించి తిరిగి జన్మించినవాడై యున్నాడు. సువార్త అతనికి ప్రకటింపబడినది.

**9. నిత్య వారసత్వము కొరకైన నిరీక్షణలో ఆనం దించువాడు :—** "జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, అనగా అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు ఆయన తన విశేషకనికరము చొప్పున మనలను మరల జన్మింపజేసెను" (1 పేతు 1:4). ఒకడు దేవుని వాక్యము నకు విధేయుడై, క్రైస్తవుడై, క్రైస్తవ జీవితంలో కొనసాగి పర లోకమందున్న గృహముయొక్క నిరీక్షణలో ఆనందించుచున్నాడు. ఎంత గొప్ప వాగ్దానము! అక్షయమైన స్వాస్థ్యము, నిర్మలమైనది, వాడబారనిది, అవధులులేని ఆనందము. వ్యాధి, నష్టము దానియొక్క సౌందర్యాన్ని హరించలేవు. అపవిత్రత దానిని పాడుచేయలేదు. ఆనందభరితమైన ఆ నిత్యదినమందు విమోచింపబడినవారు ఆనందించు దురు.

---

## కడవరి తీర్పు
## (The Last Judgement)
### 1. తీర్పు దినము

"ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను. ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యు లకు ఆజ్ఞాపించుచున్నాడు. ఎందుకనగా తాను నియమించిన మను ష్యునిచేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి

రొక దినము నిర్ణయించి యున్నాడు. మృతులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు" (అపొ. కా. 17:30-31). "మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను. ఆ తరువాత తీర్పు జరుగును" (హెబీ 9:27). "నేను (యేసు) మీతో చెప్పునదేమనగా - మనుష్యులు పలుకు ప్రతి వ్యర్థమైన ప్రతి మాటను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్పవలసి యుండును. నీ మాటలను బట్టి నీతిమంతుడవని తీర్పు నొందుదువు. నీ మాటలనుబట్టియే అపరాధివని తీర్పు నొందుదువు" (మత్తయి 12:36, 37). "మరియు తమ ప్రధానత్వము నిలుపుకొనక తమ నివాస స్థలములను విడిచిన దేవదూతలను, మహాదినమున జరుగు తీర్పువరకు కటిక చీకటిలో నిత్యపాశములతో ఆయన బంధించి భద్రము చేసెను" (యూదా 6వ). "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి నేను చెప్పు మాటయే అంత్యదినమున వానికి తీర్పు తీర్చును" (యోహా 12:48). ఇంకనూ మత్తయి 25 : 31-32, II పేతురు 2:9; 3:7; 1 యోహా 4 : 17; యూదా 14, 15 వచనములను చూడుము. "యౌవనుడా నీ యవ్వనకాలమందు సంతోషపడుము. నీ యౌవన కాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండనిమ్ము. నీ కోరిక చొప్పున ప్రవర్తింపుము. అయితే, వీటి నన్నిటిబట్టి దేవుడు నిన్ను తీర్పు లోనికి తెచ్చునని జ్ఞాపకముంచుకొనుము" (ప్రసంగి 12:9-10).

దేవుడు నీతిమంతుడు, న్యాయవంతుడు, లోకములో ఆయన సృష్టించిన మానవులు చేసే మంచిపని, చెడ్డ కార్యములను గూర్చి విమర్శించి వారికి ప్రతిఫలమిచ్చు తీర్పు దినమును నియమించి యున్నాడు. ఆ దినమున నీవు ఎట్టి బహుమానము పొందగలవో ఆలోచించు. ఈ తీర్పు దినానికి నీవు తప్పక హాజరుకావలెను. తప్పించుకొనలేవు.

## 2. న్యాయాధిపతి

మరియు ధవళమైన మహా సింహాసనమును దానియందు ఆసీనుడై యున్న యొకని చూచితిని. భూమ్యాకాశములు ఆయన సముఖము నుండి పారిపోయెను. వాటికి నిలువ చోటు కనబడక పోయెను" (ప్రకటన 20 : 11). "తన మహిమతో మనుష్యకుమారుడును ఆయనతో కూడా సమస్త దూతలును వచ్చినప్పుడు ఆయన తన మహిమ గల సింహాసనము మీద ఆశీనుడై యుండును. అప్పుడు సమస్త జనములు ఆయన యెదుట పోగు చేయబడుదురు" (మత్త 25 : 31-32). ధవళ సింహాసనమునందు ఆసీనుడై న్యాయ తీర్పు తీర్చు ఈ న్యాయాధిపతి తండ్రియైన దేవుడా? లేక ఆయన కుమారుడైన యేసుక్రీస్తా? అయితే కుమారుడైన యేసు క్రీస్తే న్యాయ తీర్పు తీర్చు అధికారమును తండ్రివలన పొంది న్యాయాధిపతిగా న్యాయము తీర్చును. "తండ్రి యెవనికిని తీర్పుతీర్చడు గాని తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు" (యోహాను 5:22, 23). "మరియు ఆయన మనుష్య కుమారుడు గనుక తీర్పు తీర్చుటకు తండ్రి ఆయనకు అధికారమును అనుగ్రహించెను" (యోహా 5:27). "ఇదియుగాక దేవుడు సజీవులకును, మృతులకును న్యాయాధిపతినిగా నియమించిన వాడు ఈయనే యని ప్రజలకు ప్రకటించి దృఢసాక్ష్య మియ్యవలెనని మాకు ఆజ్ఞాపించెను" (అపో. కా. 10 : 42). మన మందరము క్రీస్తు న్యాయ పీఠము యెదుట ప్రత్యక్షము కావలెను (II కొరిం 5 : 10). ఇంకనూ II తిమోతి 4:1; రోమా 2:5; II తిమోతి 4 : 8; యోహా 5 : 30 వచనములు చూడుము.

క్రీస్తు సర్వాధికారి. "యేసు వారి యొద్దకు వచ్చి - పరలోకమందును, భూమి మీదను నాకు సర్వాధికార మియ్యబడియున్నది.

కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి" (మత్త 28:18). క్రీస్తు సర్వము నెరిగినవాడు. దేవుని న్యాయవిధిని, మానవుని యొక్క చరిత్రను ఆయన బాగుగా ఎరిగినవాడు. "మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టమేమియు లేదు. మన మెవనికి లెక్క యొప్పచెప్పవలసి యున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది" (హెబ్రీ 4:13). యేసుక్రీస్తు నీతిగల న్యాయాధిపతి (II తిమోతి 4:8). యేసుక్రీస్తు తీర్పు న్యాయమైనది (యోహాను 5:30). ఆయన సర్వాధికారి (మత్త 28:18).

3. తీర్పులోనికి వచ్చువారు: "మరియు గొప్పవారేమి, కొద్దివారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము యెదుట నిలువబడి యుండుట చూచితిని" (ప్రకటన 20:12). "సముద్రము తనలోనున్న మృతులను అప్పగించెను, మరణమును, మృతుల లోకమును వాటి వశమునయున్న మృతులను అప్పగించెను" (ప్రకటన 20:13). సర్వలోకమునకు దేవుడు తీర్పు తీర్చును (ఆది కాం. 18:25). మనమందరము దేవుని న్యాయపీఠము యెదుట నిలుతుము. "మనలో ప్రతివాడు తన్నుగురించి దేవునికి లెక్క అప్పగించవలెను" (రోమా 14:10-12). "దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడు పొందునట్లు మనమందరము క్రీస్తు న్యాయపీఠముయెదుట ప్రత్యక్షము కావలయును" (II కొరి 5 : 10). "దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక పాతాళమందలి కటికి చీకటిగల బిలములోనికి త్రోసి తీర్పువరకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను" (II పేతురు 2:4).

భూలోకములో పుట్టిన వారందరు ఈ తీర్పులోనికి రావలెను. ఎవడు తప్పించుకొనలేడు [సశేషము

—P. ప్రకాశము, హైదరాబాదు.

# కాకినాడ బిల్డింగు విరాళముల జాబితా

దేవుని కృపవలన కాకినాడలో నిర్మించుచున్న మొదటి అంతస్థుకు మూడు వారముల క్రితము స్లాబ్ వేయుట జరిగినది. ఇప్పుడు దాని క్రింద గోడలు, వగైరా నిర్మించు పనిలో ఉన్నాము. ఈ బిల్డింగు పని సంపూర్తి యగుటకు ఇంకనూ చాలా ద్రవ్యము అవసరమైయున్నది. కాకినాడ భవన నిర్మాణ నిమిత్తమై విరాళములు పంపిన ప్రతివారికి మా హృదయ పూర్వక వందనములు.

| | |
|---|---|
| A. P. తంగమ్మ - మచిలీపట్నం | 50-00 |
| P. సైమన్ - విశాఖపట్నం | 800-00 |
| R. జాన్ - రాజమండ్రి | 100-00 |
| D. సుధాకరరావు - మార్టేరు | 100-00 |
| బిళ్ళ నాగేశ్వరరావు - బండారులంక | 10-00 |
| G. ఇమ్మానుయేలు - లక్ష్మి పోలవరం | 150-00 |
| Mrs. K. సుశీల ప్రకాశరావు - గుంటూరు | 116-00 |
| T. జ్ఞానానందం, క్రీస్తు సంఘం, కాకినాడ-2. | 500-00 |
| ఫేస్టస్ & మిస్సీ C/o E. K. V. ప్రసాదరావు - చెయ్యేరు | 1000-00 |
| B. ధర్మరాజు - నల్లగొండ | 100-00 |
| P. R. జార్జి - బొంబాయి | 100-00 |
| S. రామకృష్ణారావు - గంటి | 200-00 |
| సబ్బతి శ్యామల - గంటి | 100-00 |
| E. సువార్తమ్మ - కొవ్వూరు | 25-00 |
| T. చిన్నయ్య - బొంబాయి | 100-00 |
| క్రీస్తు సంఘము, శ్రీ కూర్మం R. Ch. సద్గుణరావుగారి ద్వారా | 250-00 |
| M. సామ్సన్, చినమునగాల, - ఖమ్మం జిల్లా | 100-00 |

| | |
|---|---|
| K. లిల్లీ, తోట వెంగడిపాలెం - పోతకమూరు | 25-00 |
| Y. P. కెజియా - విశాఖపట్నం | 50-00 |
| M. విజయరావు - విశాఖపట్నం | 500-00 |
| C. ఆశీర్వాదం C/o. 56 A P O | 100-00 |
| G. వెంకట సత్యనారాయణ - భీమవరం (ఖమ్మంజిల్లా) | 15-00 |
| K. B. E. R. కుమార్ - విజయవాడ-1 | 100-00 |
| D. రామకృష్ణరాజు, బట్టికండిగ | 20-00 |
| N. ఏలియా, దేవగుప్తం | 400-00 |
| Y. ప్రభుదాసు, తరిగోపుల, కర్నూలు జిల్లా | 20-00 |
| కలపాలి నీలిమదేవి, విజయవాడ-10 | 50-00 |
| కలపాలి సుందరమ్మ, విజయవాడ-10 | 50-00 |
| ఎలీషా M. పీటర్, సత్యావధాని, విజయవాడ-10 | 123-45 |
| S. ఫిలిప్పు, పాలకొల్లు | 400-00 |
| M. జాన్, పేరువంచ, ఖమ్మం జిల్లా | 100-00 |
| N. ప్రసాదరావు, ఇబ్రహీంపట్నం | 500-00 |

---

## క్రీస్తు, కల్వరి మరియు సంఘము.

## (Christ and Calvary and the Church)

"అంతట వారు అక్కడ కూర్చుండి ఆయనకు కావలి యుండిరి (మత్తయి 27 : 36). "ఆయన బాధింపబడి శ్రమనొందినవాడు" (యెషయా 53 అధ్యా). యేసు శిరస్సుపైన ఉన్న ముండ్ల కిరీటమును చూడుము. ముఖమునకు పైగా నున్న కనుబొమలద్వారా కారుచున్న రక్తము శత్రువులు ఆయన ముఖముపై వేసిన ఉమ్మితో కలియుచున్నది.

యేసు తన ప్రియమైన తల్లి సమక్షంలోను, మరియు ఇతరులు చూచుచుండగా సిలువలో వ్రేలాడదీయబడెను. ఆయన తన ఆత్మను తండ్రికి అప్పగింపకమునుపు ఆరు గంటలు మ్రానుపై వ్రేలాడదీయబడెను. చివరి మూడు గంటల మధ్యలో మధ్యాహ్నము మొదలుకొని మూడు గంటలు అర్ధరాత్రివలె చీకటి క్రమ్మెను. పాపముతో నిండిన చీకటిలోకము కొరకు ఆయన చీకటిలో మరణించెను.

మనము మన పాపములకొరకై భయంకరమైన నిత్యశిక్ష పొందవలసి యుండగా దీనినుండి మనలను తప్పించుటకై మన రక్షకుడు కల్వరిలో భయంకరమైన బాధను పొంది చనిపోయెను. పాపులు రక్షింపబడునట్లు చేసెను. ఒకడు యేసుచే రక్షింపబడినప్పుడు కల్వరిలో యేసు చేసిన త్యాగఫలితములను పొందును. ఆయన చిందించిన రక్తము యొక్క మేలును పొందుటకు సమీపించును. అందువలన అతడు క్రీస్తు రక్తముచే రక్షింపబడి, రక్షింపబడినవారిలో ఒకడగును. లేక ఆయన సంఘములో ఒక సభ్యుడగును. క్రొత్తనిబంధనలో సంఘము అనగా రక్షింపబడినవారు అని అర్థము. ఇట్టి భావనకొరకై క్రీస్తు తన రక్తముతో సంఘమును కొనెను. దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను (అపో. కా. 20 : 28, ఎఫెసీ 5 : 15). సంఘమునకు వెలుపట నుండి ఒకడు క్రీస్తు రక్తము లేకుండా రక్షింపబడలేడు (ప్రక 1 : 15).

ప్రభువు తన సంఘమును యెరూషలేములో ప్రారంభించెను. సంఘము స్థాపింపబడుట కొరకు ఆయన తన రక్తమును క్రయధనముగా ఇచ్చెను. ఈ పనిని ఆయన కల్వరిలో మరణించినప్పుడు చేసెను. సువార్త వేరువేరు ప్రదేశాలలో ప్రకటింపబడగా అనేకులు విశ్వసించి వాక్యమును అంగీకరించిరి. అట్టి స్థలములలో ప్రభువు సంఘము స్థాపింపబడినదని క్రొత్తనిబంధన చెప్పుచున్నది. ఎక్కడైతే సువార్త

ప్రకటింపబడలేదో అక్కడ ప్రభువు సంఘము స్థాపింపబడలేదు. సువార్త బోధింపబడిన మొదల ఏరకమైన ఇతర సంఘము స్థాపింప బడనేరదు.

## పరిశుద్ధాత్ముడు దీనిని ముందుగా చెప్పెను

సత్యమునుండి తొలగిపోవుట జరుగునను సంగతిని వ్రాయుమని పౌలుకు పరిశుద్ధాత్ముడు చెప్పెను (అపొ. కా. 20; I. తిమోతి 4; II తిమోతి 4; II థెస్స 2). ఇది క్రమేపి కొంత కాలము గడచిన తరువాత సంభవించినది. సువార్త నుండి పడిపోవుట వలన మనుష్యులు ప్రభువు సంఘము కాని ఇతర సంఘములను ప్రారంభింప మొదలుపెట్టిరి. మానవుల ద్వారా సంఘముల స్థాపన శతాబ్దముల పర్యంతము జరుగుచున్నే యున్నది.

## క్రీస్తునందు ఏకత్వము కొరకు పనిచేయాలి.

అనేకులు ఇట్టి ఏకత్వము కొరకు పనిచేసిరి. మనలో కూడా అనేకులు ఇంకనూ శ్రద్ధతో పాటు పడుచున్నారు. మనుష్యులను వేరు చేయు, మతపరముగా దూరము చేసే మానవ సిద్ధాంతములను విడనాడవలెననెడి తలంపును ప్రజలలో కలిగించుటలో అనేకులు ప్రయాసపడిరి. నేటికింకను అనేకులు ఇట్టి పనిని చేయుటలో ప్రయాసపడుచునే యున్నారు. క్రొత్త నిబంధనను చదివి, దానిని అనుసరించుట ద్వారా ప్రభువు స్థాపించిన సంఘములోనికి వారు ప్రవేశింపగలరు, అప్పుడువారు పేతురు, యాకోబు, యోహాను, స్తెఫను, పౌలు, తిమోతి మరియు క్రొత్త నిబంధనలో ఎవరిని గురించి మనము చదువుదుమో అట్టివారు ఉన్న సంఘములో వీరు కూడా సభ్యులు కాగలరు.

అవును, క్రొత్తనిబంధనలోని సంఘము నేడు ఇంకనూ నిలిచియున్నది. నీవు ఆ సంఘమందు లేనిచో నీవు క్రీస్తునందు లేవు. ఎందు

కనగా క్రీస్తునందున్న వాడు ఆయన సంఘములో ఉన్నాడని క్రొత్త నిబంధన బోధించుచున్నది. రక్షణ అనునది క్రీస్తులోను, ఆయన సంఘములోను కలదు.

క్రొత్త నిబంధనలో 'సంఘము' అను పదము రక్షింపబడిన వారిని సూచించుచున్నదని జ్ఞాపక ముంచుకొనుము. రక్షింపబడుటకు వాక్యము వినాలి, విశ్వసించాలి. మారుమనస్సు పొందాలి, క్రీస్తును నోటితో ఒప్పుకోవాలి. పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలి. తరువాతనే క్రీస్తు శరీరము అని పిలువబడు క్రీస్తు సంఘము లోనికి నీవు ప్రవేశింపగలవు.

క్రీస్తు తాను, తండ్రి యేకమైయున్నలాగున ఆయనను వెంబడించువారందరు ఏకమై యుండవలెనని ప్రార్థించెను. (యోహాను 17 అధ్యా). ఇట్టి ఐక్యత కొరకు క్రైస్తవులందరు ప్రార్థించి కృషి చేయవలెను.

— బేసిల్ ఓవర్టన్.

## సుమెయోను ( Simeon )

యేసుక్రీస్తు జీవితంలో జరిగిన అనేక సంఘటనలు, ఆయన ఉపదేశించిన అనేక ఉపమానములు లూకా తన సువార్త పుస్తకము నందు పొందుపరచెను. ఈయన వ్రాసిన "అపొస్తలుల కార్యములు" అను సంఘ చరిత్ర సంఘము యొక్క స్వరూపాన్ని స్పష్టముగ మన కళ్ళముందుంచింది. లూకా మిగిలిన లేఖకులకంటె ఎక్కువ సమాచారాన్ని క్రైస్తవులకు తను వ్రాసిన సువార్తయందు అందించెనని చెప్పే మామాట అతిశయోక్తి కాదు. లూకా తన పుస్తకంలో సుమెయోను అను గొప్ప దైవజనుని గూర్చి వ్రాసెను. సుమెయోను మాటల్లో మనకు ఆసక్తికరమైన, విషయాలు కనబడుచున్నవి. ఈయనను గూర్చి లూకా 2 : 25-35లో అంటే 11 వచనాలలో వ్రాయబడియున్నది.

ఈయన యెరూషలేము నివాసి (లూకా 2:25). సుమెయోను నీతిమంతుడు, భక్తిపరుడు మరియు పరిశుద్ధాత్మ ఈయన మీద ఉండె నని బైబిలు బోధించుచున్నది. ఈయన మోషే యుగం చివరి కాలంలో జీవించిన వ్యక్తి. ఈయనను గూర్చి లూకా వ్రాసిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు చదివినప్పుడు ఈయన జీవితం ధన్యమైన దనే విషయాన్ని గుర్తించగలం. ఈయన పాతనిబంధన కాలంలో జీవించి క్రీస్తుకొఱకు ఆశతో నిరీక్షించిన వ్యక్తుల్లో ఒకరు. ఈయన నిరీక్షణలో ఒక ప్రత్యేకత ఉన్నది.

"అతడు ప్రభువు యొక్క క్రీస్తును చూడక మునుపు మరణము పొందడని అతనికి పరిశుద్ధాత్మ చేత బయలు పరచబడి యుండెను" (లూకా 2 : 26.) "ధర్మశాస్త్రమందు వ్రాయబడినట్టు క్రీస్తును ప్రభువునకు ప్రతిష్ఠించుటకును, ప్రభువు ధర్మశాస్త్రమందు చెప్పబడినట్టు గువ్వల జతనైనను రెండు పావురపు పిల్లలనైనను బలిగా సమర్పించు టకును, వారు ఆయనను యెరూషలేమునకు తీసికొని పోయిరి".

ఆ సమయంలో సుమెయోను ఆత్మవశుడై దేవాలయము లోనికి వచ్చెను. అంతట ధర్మశాస్త్ర పద్ధతి చొప్పున ఆయన విష యమై జరిగించుటకు తల్లిదండ్రులు శిశువైన యేసును దేవాలయము లోనికి తీసుకొని వచ్చినప్పుడు అతడు తన చేతులలో ఆయనను ఎత్తి కొని దేవుని స్తుతించుచు ఇట్లనెను.

"నాథా! యిప్పుడు నీ మాట చొప్పున సమాధానముతో నీ దాసుని పోనిచ్చుచున్నావు; అన్యజనులకు నిన్ను బయలు పరచుటకు వెలుగుగాను నీ ప్రజలైన ఇశ్రాయేలీయులకు మహిమగాను నీవు సకల ప్రజల యెదుట సిద్ధపరచిన నీ రక్షణ నేను కన్నులార చూచితిని" (లూకా 2 : 27-32.).

సుమెయోను క్రీస్తుప్రభువు అన్యజనులకు వెలుగని, ఇశ్రాయే లీయులకు మహిమ యన్న, ఆయన సకల ప్రజల యెదుట దేవుడు సిద్ధ

పరచిన రక్షణ యని ఇతడు చెప్పిన మాటలు మరియు యోసేపులకు ఆశ్చర్యాన్ని కలిగించాయి. అతడు తన కివ్వబడిన వాగ్దానము నెర వేరినప్పుడు దేవుని స్తుతించుచు "నాథా యిప్పుడు నీ మాటచొప్పున సమాధానముతో నీ దాసుని పోనిచ్చుచున్నావు" అని ఆనందముతో పలికెను.

శిశువైన యేసును తన చేతులలో ఎత్తికొని అతడు నిరీక్షించిన ఆనందాన్ని పొందిన ధన్యజీవి సుమెయోను.

"సుమెయోను వారిని దీవించి ఇదిగో అనేక హృదయాలోచనలు బయలుపడునట్లు ఇశ్రాయేలులో అనేకులు పడుటకును తిరిగి లేచుటకును వివాదాస్పదమైన గురుతుగా ఈయన నియమింపబడి యున్నాడు" అని వారికి క్రీస్తుయొక్క ఔన్నత్యాన్ని ముందుగా తెలియజేయుచున్నాడు.

35వ వచనములో క్రీస్తుయొక్క మరణాన్ని గూర్చి అలంకార భాషలో ఒక ప్రవచనాన్ని చెప్పెను. "నీ హృదయములోనికి ఒక ఖడ్గము దూసికొనిపోవునని ఆయన తల్లియైన మరియతో చెప్పెను". క్రీస్తు జన్మించిన తరువాత ఆయన మరణాన్ని గూర్చి క్రొత్త నిబంధనలో వ్రాయబడిన మొట్టమొదటి ప్రవచనము క్రీస్తుప్రభువును గూర్చి పాతనిబంధనలో సుమారు 300 ప్రవచనాలు వ్రాయబడినవి.

సకల ప్రజలయెదుట దేవుడు సిద్ధపరచిన రక్షణ క్రీస్తే. క్రీస్తు సర్వలోకానికి రక్షకుడై యున్నాడు. ఈ రక్షణ నీవు పొందాలంటే విని, విశ్వసించి, మారుమనస్సు పొంది, క్రీస్తు ప్రభువని ఒప్పుకొని, తండ్రియొక్కయు, కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామమున పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుము. ఆయన నిన్ను తన సంఘముతో చేర్చును.

—E.K.V. ప్రసాదరావు, చెయ్యేరు.

# యేసు మార్గము - సాతాను మార్గము

యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు, - మార్గములలో నిలిచి చూడుడి, పురాతన మార్గములను గూర్చి విచారించుడి, మేలు కలుగు మార్గమేది అని యడిగి అందులో నడుచుకొనుడి, అప్పుడు మీకు నెమ్మది కలుగును. (యిర్మీయా 6 : 16).

ఈ ప్రజలతో నీ విట్లనుము - యెహోవా సెలవిచ్చున దేమనగా - జీవమార్గమును, మరణ మార్గమును నేను మీ ఎదుట పెట్టుచున్నాను (యిర్మి 21:8) చూడుము నేడు నేను జీవమును - మేలును, మరణమును - కీడును, నీ ఎదుట ఉంచియున్నాను. నేడు జీవమును, మరణమును, ఆశీర్వాదమును, శాపమును నేను నీ ఎదుట ఉంచియున్నాను (ద్వి. కాం. 30 : 15, 19).

| యేసు మార్గము | | సాతాను మార్గము |
|---|---|---|
| జీవమార్గము | — | మరణ మార్గము |
| మేలుకలుగు మార్గము | — | కీడుకలుగు మార్గము |
| ఆశీర్వాదము | — | శాపము |
| నిత్యజీవము | — | నిత్యనరకం (నాశనం) |
| పరిశుద్ధ మార్గము | — | అపవిత్ర మార్గము |
| రాజమార్గము | — | చాటుమార్గం (దొంగమార్గం) |
| తిన్నని మార్గము | — | వంకర మార్గము |
| సత్య మార్గము | — | అసత్య మార్గము |
| నీతి మార్గము | — | అవినీతి మార్గము |
| వెలుగు మార్గము | — | చీకటి మార్గము |
| ఇరుకు మార్గము | — | విశాల మార్గము |
| సిలువ మార్గము | — | పాప మార్గము |
| ఆనంద మార్గం | — | దుఃఖ మార్గము |
| బుద్ధిమంతులుపోవుమార్గం | — | బుద్ధిహీనులు పోవు మార్గం |

పరిశుద్ధ మార్గము, రాజ మార్గము, నిత్యానంద సంతోష మార్గము, జీవముగల దేవుని మార్గము (యెషయా 35 : 8-9).

ఇరుకు మార్గము యేసుక్రీస్తు మార్గము (మత్తయి 7:13-14). యేసుక్రీస్తే పరలోకమునకు మార్గము (మార్గము, సత్యము, జీవము.) ప్రభువైన యేసు ద్వారానే తప్ప ఎవరును తండ్రియొద్దకు (పరలోకం) చేరలేరు (యోహాను 14:6).

ఊరికి పోవు త్రోవ ఎరుగని వారై బుద్ధిహీనులు తమ ప్రయాసచేత ఆయాసపడుదురు (ప్రసంగి 10:15). క్రిందనున్న పాతాళమును తప్పించుకొనవలెనని బుద్ధిమంతుడు పరమునకు పోవు జీవమార్గమున నడుచుకొనును (సామె 15:24).

'మీ మార్గములను, మీ క్రియలను దిద్దుకొనుడి' (యిర్మి 7:3,5) బిలాము, కయీను, దేమాలు ఇహలోకము స్నేహించి తిన్నని మార్గములు విడిచిపోయిరి. అయ్యో వారికి శ్రమ. గనుక మనము పాపుల మార్గమున నిలువక, అవిశ్వాసులతో విజ్జోడుగా ఉండక మూర్ఖ తరానికి వేరై క్రీస్తు మార్గాన నడుద్దాం. ప్రభురాకకు సిద్ధపడుదాం.

— యేలూరి ఆశీర్వాదం, సీతారాంపురం.


---

Regd. No. R/KD—45/KD.H.O.

From
SATYAWAKKU
P.O. Box 80
KAKINADA 533 001

No.

To



...OF CHRIST
...OX NO. 3815
...ELHI PIN: 110049